# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

మంగళవారం 9 డిసెంబర్ 2025 పేజీలు 8




# అక్రమ నిర్మాణాల కోసమే..!
# డిప్యూటీ కమిషనర్ విధులా..?

- ఎమ్మెల్యే అనుచరుల అక్రమ కట్టడాలపై జీహెచ్ఎంసి సర్కిల్-26 ముందు ధర్నా..
- గాజులరామారం డిప్యూటీ కమిషనర్ కార్యాలయం గేటుకు వినతిపత్రం..

గాజులరామారం సర్కిల్-26 ఉప కమిషనర్ మల్లారెడ్డికి టిజి-బిపాస్ చట్టం చుట్టంతో సమం..! తను ఒక అడ్వకేట్ చదివిన అనుభవాన్ని, అక్రమ కట్టడాలను సక్రమం చేయడానికి వినియోగించడం విశేషం.. దీనికి తోడు ఉన్నతాధికారుల అండ కూడా దండిగానే ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. డిసి మల్లారెడ్డిని అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే, చట్టంతో సమాధానం చెప్పడం ఆయన నైజం.. ఈ వ్యవహారాన్ని ట్విట్టర్ ద్వారా, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్, జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ దృష్టికి తీసుకెళ్ళినా చోద్యం చూడటమే కానీ చర్యలు లేవు.. ఈ సర్కిల్ నుండి జీహెచ్ఎంసి ఉన్నతాధికారులకు, జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్ టీమ్‌కి నెలనెలా భారీ మొత్తంలో ముడుపులు సమర్పించి, అక్రమ కట్టడాలపై చర్యలు లేకుండా చూడటంలో డి.సి సారు ప్రధాన పాత్రను పోషిస్తారని విమర్శలు లేకపోలేదు.. అందుకే, స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చిన అక్రమ కట్టడాలను సైతం, కూల్చివేయకుండా, ప్రమాదకర అక్రమ నిర్మాణాలు గాజులరామారం సర్కిల్-26 పరిధిలో నేటికీ నిదర్శనంగా ఉన్నాయి.. అందుకు "పెన్ పవర్" వద్ద ఆధారాలు కోకొల్లలు.. కాదని డిప్యూటీ కమిషనర్(ఎల్ఎల్‌బి) నిరూపించగలరా..? చివరకి పార్క్ స్థలం కబ్జాకు కూడా బహిరంగంగా సహకరించిన ఘనత ఆయనకే దక్కుతుంది.. ఉషోదయ కాలనీ ఫేజ్-1లో జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్ అధికారులు 2021లో కూల్చేసిన అక్రమ నిర్మాణాన్ని కూడా..! మళ్ళీ నిర్మించడానికి, గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కీలకంగా వ్యవహరించారు.. ఇలాంటి అవినీతి అధికారులు, ఎమ్మెల్యే అనుచరుల అక్రమ షెడ్లకు సహకరించడం పెద్దపనేమి కాదని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తాయి.. ఎందరో త్యాగఘనులు ప్రాణాలు అర్పించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారుల ముసుగులోనే, అవినీతి జలగలు తిష్ట వేయడం బాధాకరమైన విషయం.. ఇది చాలదా తెలంగాణలో సిస్టమ్ క్షీణించిందని చెప్పడానికి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 8:

-2లో




- ఎల్ఎల్‌బి చదివిన అనుభవంతో డిప్యూటీ కమిషనర్ హోదాలో చట్టాలకు తూట్లు..?
- టిజి-బిపాస్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న గాజులరామారం "డిప్యూటీ కమిషనర్"..!
- "నోటీసులు- స్పీకింగ్" ఆర్డర్‌లు జారీచేసి ముడుపులు దండుకోవడంలో దిట్ట..
- జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్ కూల్చేసిన పార్క్ స్థలం కబ్జాలను కూడా సక్రమం చేసే సత్తా..
- పైఅధికారులకు వాటాలే ఇస్తారో..! చట్టాన్ని చదివిన డి.సి,చట్టాలను కాలరాస్తున్న వైనం..
- అనుమతులు లేని అక్రమ షెడ్లకు ఇంటి నెం.02-072/350/1/బి కేటాయింపు..
- ప్రభుత్వ, ప్రజా పయోజనాలు కబ్జాచేసి అనుమతులు లేకుండా 12 అక్రమ షెడ్లు..!
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనుచరులు అయినందునే చర్యల్లేవని విమర్శలు..!
- ఆకుల సతీష్ ఆధ్వర్యంలో సర్కిల్-26 కార్యాలయం ముందు ధర్నా..

# కూకట్‌పల్లి "జనంబాట"లో..!
# కల్వకుంట్ల కవిత రోడ్డుషో..!

## అసంపూర్తి పాఠశాల భవనాన్ని పరిశీలించిన జాగృతి అధ్యక్షురాలు..



- 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి మీదుగా కవిత రోడ్డుషో..
- స్థానిక సమస్యలపై ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు..
- హౌసింగ్ బోర్డు థర్డ్ ఫేజ్ రమ్యగ్రౌండ్ వద్ద నిలిచిపోయిన ప్రభుత్వ పాఠశాల పనులు..
- శంకుస్థాపన చేసి పనులు నిలిపివేసి, అంధకారంలో విద్యార్థుల, భవిష్యత్..
- కనీస వసతులు కరువై, రేకుల షెడ్‌లోనే విద్యార్థులకు పాఠాలు..
- పాలకుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని కల్వకుంట్ల కవి వ్యాఖ్యలు..
- అనుమతుల పేరిట ఏళ్ళ తరబడి పనుల జాప్యంపై ప్రభుత్వమే బాధ్యత వహించాలి..

-3 లో

# హైదరాబాదులో ఘోరం...
# ఇంటర్ విద్యార్థినిని గొంతు కోసి చంపిన యువకుడు

- హైదరాబాద్ వారాసిగూడలో ఇంటర్ విద్యార్థిని దారుణ హత్య
- తల్లి కళ్లెదుటే పవిత్ర గొంతు కోసిన మేనమామ వరసయ్యే యువకుడు
- ఘటనాస్థలిలో కత్తి, మొబైల్ వదిలి పరారైన నిందితుడు
- కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు



హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ నగరంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ యువకుడు ఇంటర్ విద్యార్థినిని ఆమె తల్లి కళ్లెదుటే గొంతు కోసి అతి కిరాతకంగా హత్య చేశాడు. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వారాసిగూడలో ఈ దారుణం జరిగింది.

-4 లో

# అక్రమ నిర్మాణాల కోసమే..! డిప్యూటీ కమిషనర్ విధులా..?





## ట్రాఫిక్ సమస్యతో పాటు.. ప్రమాదాలకు నిలయం..

గాజులరామారం డిప్యూటీ కమిషనర్ నిర్లక్ష్యమో, లేక తీసుకున్న ముడుపులకు ఒప్పందమో..! తెలియదు కానీ..! ప్రజలను ప్రమాదంలో పెడుతున్నారు.. అక్రమ షెడ్డులో "మద్యం దుకాణం" పార్కింగ్ సదుపాయం కూడా లేకపోవడంతో వాహనాలు రోడ్డుపైనే నిలుస్తున్నాయని, దీని కారణంగా రోజూ భారీ ట్రాఫిక్ జామ్‌లు, రోడ్డు ప్రమాదాలకు అవకాశం ఉందని ఆకుల సతీష్ హెచ్చరించారు.. ప్రజల సొమ్ముతో వేతనాలు పొందుతున్న గాజులరామారం జీహెచ్ఎంసి అధికారులు, ప్రజలను రిస్కులో పెడుతున్నారు.. అక్రమ షెడ్లకు ఇంటి నెంబర్‌లు కేటాయించ , తమ అవినీతిని మరింత చాటుకున్నారు.. అనుమతుల్లేని ఈ అక్రమ షెడ్లకు కూడా ఇంటి నెంబర్: 02-072/350/1/బి ఇంటి నెంబర్ కేటాయించడం చూస్తేనే తెలుస్తోంది.. గాజులరామారం సర్కిల్-26 అధికారుల అవినీతి పతాక స్థాయికి చేరుకుందని..ఇది పూర్తిగా అధికార దుర్వినియోగమేనని, లోతైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా బీఆర్ఎస్ అనుచరుల అక్రమ కట్టడాలకు రక్షణగా ఉన్నారని వారు ఆరోపించారు..

- మొదటి పేజి తరువాయి

గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది..? ధనార్జనే ధ్యేయంగా, ముడుపులే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తూ, నిబంధనలకు తిలోదకాలు పలికి, టిజి-బిపాస్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, స్థానికులు సోమవారం దర్నాకు దిగారు.. అక్రమ కట్టడాలను నియంత్రించాల్సిన, టౌన్‌ప్లానింగ్ అధికారులు, మున్సిపాలిటీకే పెద్ద దిక్కుగా ఉన్న డిప్యూటీ కమిషనర్, చట్టాలను అమలు చేయకుండా, సహకరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. కఠినమైన నిర్మాణ చట్టాలను కాలరాస్తున్నారు..! మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలోని గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 అవినీతి మయంగా తయారైంది.. బాధ్యత గల సంబంధిత అధికారులే బాధ్యులుగా ఉండట బాధాకరం.. వీళ్ళు ప్రజా సేవకులా, ప్రజలను ప్రమాదంలో పెట్టేందుకే నియమించిన అధికారులా..? తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం, కఠినమైన నిబంధనలతో, ఏర్పాటు చేసిన టిజి-బిపాస్ చట్టం, సెక్షన్ 168 అమలు అవుతుందా..? జీహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయాల్లో విధులు నిర్వర్తించేది అధికారులా, అక్రమార్కులా..? అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

## ఎమ్మెల్యే అనుచరుల అక్రమ షెడ్లకు చర్యల మినహాయింపు..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా "కైసర్ నగర్%-%గండి మైసమ్మ" రోడ్డుపై ఎమ్మెల్యే అనుచరులు అక్రమంగా చేపట్టిన నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని ఆకుల సతీష్ టీమ్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ధర్నా చేపట్టారు.. గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లా రెడ్డి కార్యాలయం గేటుకు వినతిపత్రాన్ని అందజేసి ధర్నా నిర్వహించారు.. నాయకులు మాట్లాడుతూ.. ఆక్సిజన్ హోమ్స్ అపార్ట్‌మెంట్ ఎదురుగా ఉన్న కీలక ప్రాంతంలో, 60 అడుగుల ప్రధాన రోడ్డును, 30 అడుగుల ఫుట్‌పాత్‌ను,కైసర్ నగర్ వైపు 60 అడుగుల బఫర్‌జోన్ మరియు, అపార్ట్‌మెంట్‌కు సంబంధిం చిన 10 మీటర్ల సెట్‌బ్యాక్ స్థలాన్ని ఆక్రమణపై ఫిర్యాదు చేసినా గాజులరామారం డిప్యూటీ కమిషనర్ "దున్నపోతు మీద వర్షంపడిన" చందంగా వ్యవహరిస్తున్నారని ఆకుల సతీష్ తీవ్రంగా విమర్శించారు.. భవిష్యత్తు అవసరాలకోసం కేటాయించిన "ప్రజా పయోజనాలు" కబ్జాచేసి, ప్రమాదకర అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే..! మామూళ్ళ మత్తులో "మన్నుతిన్న పాములె" పడున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రజా అవసరాల భూమిని ఎలాంటి అనుమతులు లేకుండానే ఆక్రమించి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అనుచరులు సుమారు 12 భారీ షెడ్లు నిర్మించారని ఆరోపించారు.. వాటిలో ఒక షెడ్డులో అక్రమంగా "వి లిక్కర్ మార్ట్" ఏర్పాటు చేసినప్పటికీ, సంబంధిత అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడం వెనుక భారీ అవినీతి దాగి ఉందని ఆరోపించారు..



## కుత్బుల్లాపూర్‌లో నేటికీ బీఆర్ఎస్ శాసనాలే..?

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ..! కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మాత్రం నేటికీ బీఆర్ఎస్ నాయకులు, వారి అనుచరులే అధికారులను శాసిస్తున్నారని సతీష్ విమర్శించారు.. ప్రజలకు జవాబుదారులుగా ఉండాల్సిన అధికారులు, రాజకీయ నాయకుల ఆదేశాలకు లోబడి పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను లేవనెత్తి డిమాండ్ చేశారు..

అక్రమంగా నిర్మించిన 12 భారీ షెడ్లను వెంటనే కూల్చివేయాలని, గాజులరామారం డీసీ మల్లా రెడ్డితో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులపై విచారణ జరపి కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.. రోడ్డు, ఫుట్‌పాత్, బఫర్‌జోన్ ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అక్రమంగా ఏర్పాటు చేసిన "వి లిక్కర్ మార్ట్"ను తక్షణమే తొలగించాలని హెచ్చరించారు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇంచార్జ్ మంత్రికి విజ్ఞప్తి చేసిన నిరసన కారులు, గాజులరామారం సర్కిల్-26 అధికారుల అవినీతి, అధికార దుర్వినియోగంపై తక్షణ చర్యలకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.. గాజులరామారం డిప్యూటీ కమిషనర్‌పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.. చర్యలు చేపట్టే వరకు పోరాటం ఆగదని, నిర్లక్ష్యం వహిస్తే, హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని, హైకోర్టును ఆశ్రయిస్తామని ఆకుల సతీష్ హెచ్చరించారు.. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో నల్ల జయశంకర్ గౌడ్, అమలేశ్వరి, కంది శ్రీరాములు, పులి బలరాం, భీమ్ రాజ్, శ్యామ్, దేవర రమేష్, బిజెవైఎం మణికంఠ, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, చందు, లానా, మారి గణేష్, వేముల రమేష్, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



# కూకట్‌పల్లి "జనంబాట"లో..! కల్వకుంట్ల కవిత రోడ్డుషో..!

## అసంపూర్తి పాఠశాల భవనాన్ని పరిశీలించిన జాగృతి అధ్యక్షురాలు..

- 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి మీదుగా కవిత రోడ్డుషో..
- స్థానిక సమస్యలపై ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు..
- హౌసింగ్ బోర్డు థర్డ్ ఫేజ్ రమ్యగ్రౌండ్ వద్ద నిలిచిపోయిన ప్రభుత్వ పాఠశాల పనులు..
- శంకుస్థాపన చేసి పనులు నిలిపివేసి, అందకారంలో విద్యార్థుల, భవిష్యత్..
- కనీస వసతులు కరువై, రేకుల షెడ్‌లోనే విద్యార్థులకు పాఠాలు..
- పాలకుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని కల్వకుంట్ల కవి వ్యాఖ్యలు..
- అనుమతుల పేరిట ఏళ్ళ తరబడి పనుల జాప్యంపై ప్రభుత్వమే బాధ్యత వహించాలి..






**కూకట్‌పల్లి, పెన్ పవర్, డిసెంబర్ 8:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా సోమవారం కూకట్‌పల్లి మీదుగా రోడ్డు షో నిర్వహించారు.. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఆమె, స్థానిక ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు థర్డ్ ఫేజ్ కాలనీ లోని రమ్య గ్రౌండ్ వద్ద అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాన్ని కల్వకుంట్ల కవిత సందర్శించారు.. నిర్మాణ పనులు ఎందుకు నిలిచిపోయాయని స్థానిక నాయకులను ఆమె అడిగి తెలుసుకున్నారు.. గత ప్రభుత్వంలో అప్పటి కార్పొరేటర్ మందాటి శ్రీనివాస్ చొరవతో, స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరుతో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి దాతల సహకారంతో శంకుస్థాపన జరిగిందని.. అప్పటి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించి.. పనులు కొంత మేరకు జరిగినప్పటికీ, అనంతరం వివిధ కారణాలతో నిర్మాణం నిలిచిపోయిందని తెలిపారు. తాజాగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి వద్దకు, స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో స్థానికులు వెళ్లగా, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి అవసరమైన అనుమతులు ఇస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్టు కవితతో ప్రస్తావించారు.. ప్రస్తుతం ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థులు, వాటర్ వర్క్స్ బోర్డు స్థలంలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్‌లో విద్యను అభ్యసిస్తున్న పరిస్థితిని కల్వకుంట్ల కవిత పరిశీలించారు.. అక్కడ కొంతసేపు పిల్లలతో మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని, స్థానికులు కల్వకుంట్ల కవితను కోరగా,



తగిన వేదికల్లో అంశాన్ని ప్రస్తావిస్తామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కట్ట నరసింహారావు, సూర్యనారాయణ రావు, పెరమాండ్ల నర్సింగరావు, జాగృతి మనోజ్, శేషి రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అతిథుల కోసం నోరూరించే వంటకాలు

**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన అతిథులకు విందు భోజనం**

**తాజ్ హోటల్స్ ఆధ్వర్యంలో వంటకాల తయారీ, ఏర్పాట్లు**

**తెలంగాణ సంప్రదాయ వంటకాలతో పాటు పాశ్చాత్య రుచులు**

**హైదరాబాదీ బిర్యానీ, సకినాలు, ఖుబానీ కా మీఠా ప్రధాన ఆకర్షణ**

**అంతర్జాతీయ ప్రమాణాలతో పరిశుభ్రతకు పెద్దపీట**




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన దేశ, విదేశీ అతిథులకు రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన విందు ఏర్పాటు చేసింది. తెలంగాణ సంప్రదాయ ఆతిథ్యాన్ని చాటిచెప్పేలా, ప్రముఖ తాజ్ హోటల్స్ ఆధ్వర్యంలో నోరూరించే వంటకాలను సిద్ధం చేశారు. స్థానిక రుచులతో పాటు అంతర్జాతీయ వంటకాలను మేళవించి ప్రత్యేక మెనూను రూపొందించారు.

ఈ విందులో తెలంగాణ వంటకాలకు పెద్దపీట వేశారు. హైదరాబాదీ దమ్ బిర్యానీ, మటన్ కర్రీ, ఖుబానీ కా మీఠా వంటి వంటకాలతో పాటు, విదేశీ అతిథులను దృష్టిలో ఉంచుకుని గ్రిల్డ్ ఫిష్, రోస్ట్ చికెన్ వంటి పాశ్చాత్య వంటకాలను కూడా మెనూలో చేర్చారు. భోజనంతో పాటు అల్పాహారం, స్నాక్స్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సకినాలు, ఇప్పపువ్వు లడ్డూ, ఉస్మానియా బిస్కెట్లు వంటి తెలంగాణ చిరుతిళ్లను ప్రత్యేకంగా అందించారు. పండ్లతో అక్కడికక్కడే కోల్డ్ ప్రెస్ జ్యూస్‌లు తయారు చేసి సర్వ్ చేశారు. ఈ ఏర్పాట్ల కోసం తాజ్ హోటల్స్‌కు చెందిన 450 మంది సిబ్బంది బృందం వారం రోజుల ముందు నుంచే సన్నద్ధమైంది. తాజ్ హోటల్స్ ఎగ్జిక్యూటివ్ షెఫ్ గణేశ్ మాట్లాడుతూ, "అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలు పాటిస్తూ పూర్తి పరిశుభ్రమైన వాతావరణంలో వంటకాలను సిద్ధం చేశాం. అతిథుల కోసం అన్ని పదార్థాలను అక్కడికక్కడే తాజాగా వండి వడ్డించాం" అని వివరించారు. తెలంగాణ సంప్రదాయ, ఆధునిక రుచుల మేళవింపుతో కూడిన ఈ విందు అతిథులను ఎంతగానో ఆకట్టుకుంది.

## అభయ హస్తం కాదు.. భస్మాసుర హస్తం :మంత్రి హరీశ్ రావు ఎద్దేవా

**హైదరాబాద్ పెన్ పవర్:**

బీసిఎం రేవంత్ రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ పాలన ఇది అని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. రెండేళ్లలోరేవంత్ ఆత్మస్తుతి, పరనింద తప్ప మరొకటి లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ ప్రారంభించిన స్కీములన్నీ అటకెక్కించారని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలు ఏమైందీ? అని అభయ హస్తం కాదు.. భస్మాసుర హస్తం అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో రోడ్లు, స్కూళ్లు, ప్రాజెక్టులు అన్నీ ఆగిపోయాయని, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో హామీలు, అభివృద్ధి ఏదీ జరగలేదని మండిపడ్డారు. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని, పొద్దున్నేబ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయని

హరీశ్ రావు దుయ్యబట్టారు. మరిన్ని కనుగొనండి హైదరాబాద్ వార్తల కవరేజ్ పవర్ బ్యాంకులు వార్తాపత్రిక యాక్సెస్ అంతర్జాతీయ వార్తల సేవ ప్రకటనల సేవలు ట్రావెల్ బ్యాగులు ల్యాప్‌టాప్‌లు (వార్తల కోసం) ఆధ్యాత్మిక పుస్తకాలు కెరీర్ గైడెన్స్ ప్లాట్‌ఫామ్ ఈ-పేపర్ యాక్సెస్ కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేశాడని, అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం అవ్వలేదని అన్నారు. ఐటిఐ, ఐటి, ఐఐటికి తేడా తెలియని సిఎం మనకు దొరికారని, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తామన్నారని.. ఇచ్చారా? అని ప్రశ్నించారు. పిల్లలు పుట్టాక కల్యాణలక్ష్మి చెక్కులు ఇస్తున్నారని, ఈ ప్రభుత్వం కల్యాణలక్ష్మి కింద రూ.980 కోట్లు బకాయి పడిందని అన్నారు. రుణమాఫీ పూర్తిగా చేసినట్టు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం అని సవాల్ విసిరారు. అందాల పోటీలు పెట్టి రాష్ట్రం పరువు తీశారని, పోటీ నుంచి మధ్యలోనే తప్పుకుని మిస్ ఇంగ్లండ్ వెళ్లిపోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలపై అత్యాచారాలు పెరిగాయని హరీశ్ రావు ధ్వజమెత్తారు.

## హైదరాబాదులో ఘోరం... ఇంటర్ విద్యార్థినిని గొంతు కోసి చంపిన యువకుడు

- మొదటి పేజి తరువాయి

మృతురాలిని పవిత్రగా గుర్తించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పవిత్రకు ఉమాశంకర్ వరుసకు మేనమామ అవుతాడు. ఆమెను వివాహం చేసుకోవాలని భావించాడు. అయితే, ఉమాశంకర్ మద్యానికి బానిస అనే కారణంతో ఆమె అతడితో పెళ్లికి నిరాకరించింది. ఈ క్రమంలో ఉమాశంకర్... పవిత్రపై కోపం పెంచుకున్నాడు. పవిత్రతో మాట్లాడుతూనే, అకస్మాత్తుగా తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె గొంతు కోశాడు. తీవ్ర రక్తస్రావంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచింది.కూతురిని కాపాడుకునేందుకు తల్లి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. హత్య చేసిన వెంటనే నిందితుడు ఉమాశంకర్, తన కత్తిని, మొబైల్ ఫోన్‌ను ఘటనాస్థలంలోనే వదిలేసి పరారయ్యాడు. సమాచారం అందుకున్న వారాసిగూడ పోలీసులు, క్లూస్ టీమ్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆధారాలు సేకరించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు పోలీసులు తెలిపారు. "హత్యకు గల కచ్చితమైన కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం. నిందితుడిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటాం" అని అధికారులు వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## ఫ్యూచర్ సిటీలో ఇంటర్నేషనల్ స్టేడియం...

**హైదరాబాద్ పెన్ పవర్:** విజన్-2047 పేరుతో రూపొందిస్తున్న అభివృద్ధి ప్రణాళికలో, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి మెట్రోపాలిస్‌గా తీర్చిదిద్దడానికి క్రీడా మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ బృహత్తర ప్రణాళికలో భాగంగా.. నగర శివారులో అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలకు అనుగుణంగా భారీ నిర్మాణాలను చేపట్టడానికి రూపకల్పన చేశారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను కేవలం ఆర్థిక కేంద్రంగానే కాక, వినోదం.. క్రీడలకు కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ డిస్ట్రిక్ట్‌లో ముఖ్యంగా రెండు భారీ క్రీడా ప్రాజెక్టులను నిర్మించనున్నారు.అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం: దేశంలోనే అత్యాధునికమైన, ప్రపంచ స్థాయి మ్యాచ్‌లు నిర్వహించేందుకు వీలుగా 100 ఎకరాల విస్తీర్ణంలో ఒక అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను నిర్మించాలని నిర్ణయించారు. ఈ స్టేడియం నిర్మాణం పూర్తయితే.. హైదరాబాద్‌లో రెండు అంతర్జాతీయ స్టేడియాలు (ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంతో పాటు) ఉంటాయి.గోల్ఫ్ కోర్స్: ప్రముఖ క్రీడలలో ఒకటైన గోల్ఫ్ క్రీడను ప్రోత్సహించేందుకు 18 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఒక గోల్ఫ్ కోర్స్‌ను కూడా ఇదే ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఇది నగరంలో గోల్ఫ్ క్రీడాభిమానులకు, అంతర్జాతీయ స్థాయి టోర్నమెంట్‌లకు దోహదపడుతుంది.ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌లో ఈ క్రీడా సదుపాయాలతో పాటు వినోదాత్మక అంశాలను కూడా జోడించారు. ఈ ప్రాంతం 15 వేల ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్‌కు ఆనుకుని ఉండటం వల్ల.. పర్యావరణపరంగానూ ప్రాముఖ్యత సంతరించుకుంది.ఈ డిస్ట్రిక్ట్‌లో క్రీడా మైదానాలతో పాటు.. థీమ్ పార్కులు, రిసార్టులు, రాజీవ్ జూలాజికల్ పార్కును కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇది హైదరాబాద్‌కు వినోద, పర్యాటక రంగంలో కొత్త ఆకర్షణను తీసుకురానుందిఈ క్రీడా, వినోద కేంద్రం మొత్తం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ లో భాగంగా ఉంటుంది. మొత్తం 765 చదరపు కి.మీ. విస్తీర్ణంలో, 30 వేల ఎకరాల్లో 'వర్క్, లివ్, లెర్న్ అండ్ ప్లే' సూత్రాలతో ఈ నగరం అభివృద్ధి చెందుతుంది. ఈ విధంగా.. అంతర్జాతీయ క్రీడా వేదికలు భవిష్యత్తు నగరంలో అంతర్భాగంగా ఉండబోతున్నాయి.

## పేద విద్యార్థులకు ఫీజు బకాయిలను చెల్లించకపోవడం దారుణం

**హైదరాబాద్ పెన్ పవర్:** గ్లోబల్ సమ్మిట్, ఫుట్ బాల్, అందాల పోటీలకు వందల కోట్లు ఖర్చు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించక పోవడం దారుణమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. 10వేల కోట్ల విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని నవంబర్ 17 ఖమ్మం నుండి హైదరాబాద్ కు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త 250 కిలోమీటర్ల మహా పాదయాత్ర హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద ముగింపు కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. పెండింగ్లో ఉన్న పదివేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తిన మంత్రులకు కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం... విద్యార్థుల బకాయి ఫీజులు చెల్లించకుండా వివక్ష చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే మంత్రులకు బిల్లులు ఆపి , ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఖార్కాన దోపిడి కేసులు ఐదుగురు అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖార్కాన లో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఉత్తర మండల పోలీసులు,టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా పని చేశారు. టోలిచౌకి లో దొంగతనానికి పక్కా ప్రణాళిక రూపొందించారు. 13 మంది ముఠా సభ్యుల ఈ కేసులో ఉన్నారని ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వెల్లడించారు.

ఘటనలో 23 తులాల బంగారం,95 వేల నగదు అపహరించారు. 73 గ్రాముల బంగారం,43 వేల నగదు స్వాధీనం చేసుకున్నాం. దంపతులుగా నటించిన నేపాల్ కు చెందిన రేఖా,రాజేంద్ర సాహు లు ప్రధాన నిందితులు. ఏజెన్సీ ద్వారా పని లో చేరిన 25 రోజులకే దోపిడీ చేసారు. సీపీ ఆదేశాల మేరకు 6 బృందాలు ఏర్పాటు చేసాం. కెప్టెన్ గిరి ఇంట్లో దోపిడీ, కెప్టెన్ ను తాళ్లతో కట్టేసి దాడి చేసి బంగారు ఆభరణాలు,నగదు అపహరించారు. ఈ కేసులో 5 మంది అరెస్ట్ అయ్యారు. ఎనిమిది మంది పరారీలో వున్నారు.

ఇళ్లలో పనికి పెట్టుకునే ముందు వారికి సంబంధించిన అన్ని వివరాలు ఆధారాలను జాగ్రత్తగా పరిశీలించాలని డీసీపీ సూచించారు

## పడిపూజకు హాజరయిన తలసాని

**హైదరాబాద్ పెన్ పవర్:** సనత్ నగర్ లోని బి కె గూడ లో నీరుడు కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజకు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. స్వామి వారికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజలు నిర్వహించిన అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు.

# సర్పంచ్ పదవి ప్రజలకు నేరుగా సేవ చేసే గొప్ప బాధ్యత

**జయశంకర్ భూపాలపల్లి: పెన్ పవర్:** గ్రామాల్లో సర్పంచ్ పదవి ప్రజలకు నేరుగా సేవ చేసే గొప్ప బాధ్యత అని, ప్రజలందరి సంఘీభావంతో ఏకగ్రీవ సర్పంచ్ నిర్ణయం ప్రజాస్వామ్యంలో మంచి సాంప్రదాయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మొదటి, రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సన్మానం చేశారు. సర్పంచ్ లందరికీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాలల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలన్నారు. గ్రామ ప్రజల ఐక్యతతో, అభివృద్ధి లక్ష్యంతో ఏకగ్రీవంగా సర్పంచ్ లను ఎన్నుకోవడం సంతోషమన్నారు. ఈ నిర్ణయం గ్రామ సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు, తాగు నీరు, విద్యా, ఆరోగ్య రంగాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు సర్పంచ్లు కీలక పాత్ర పోషించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేతో మండలాల వారిగా సర్పంచ్ లు గ్రూపు ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

గ్రామాల వారీగా ఏకగ్రీవ కాంగ్రెస్ సర్పంచ్ లు..

1)తొట్ల తిరుపతి యాదవ్(బాలయ్యపల్లి)
2)జక్కుల మానస – సాంబయ్య(ఇజ్జయ్యపల్లి)
3)జెల్ల రాము(చెంచుపల్లి)
4)కొల్లూరి రాజేశ్వర్ రావు(గూడెపల్లి)
5)భూతం రజిత – రమేష్(కొత్తపల్లి(బీ))
6)గుల్ల స్వప్న – తిరుపతి(రేపాక)
7)విడిదినేని శ్రీలత – అశోక్(బుద్దారం)
8)కుమ్మరి సాంబయ్య(గుడిపాడు)
9)బద్దం రామిరెడ్డి(బద్దంపల్లి)
10)బొద్దు తిరుపతి(వెలిశాల)
11)వ్యాసనవేణి శ్రీలేఖ – సతీష్ రావు(పెద్దంపల్లి)
12)కొడారి అశోక్(ఏలేటిరామయ్యపల్లి)
13)లావుడ్య రవీందర్ నాయక్(పాశిగడ్డ తండా)
14)ఇంగిలి రాజేందర్(ముచినిపర్తి)
15)ఎర్రబెల్లి రాజేశ్వరరావు(బావుసింగ్ పల్లి, చిట్యాల)
16)మంతా మనోహర్(చైన్ పాక)
17) ఓరుగంటి రజిత – బాబురావు(శ్యామ్ నగర్)
18)పొనగంటి ముత్తమ్మ(బావుసింగ్ పల్లి, భూపాలపల్లి)

# యువ వ్యాపారవేత్తల కోసం 'హామ్స్టెక్ లాంచ్ప్యాడ్' ప్రారంభం

**హైదరాబాద్ పెన్ పవర్:** సృజనాత్మక విద్య రంగంలో మూడు దశాబ్దాలకు పైగా ప్రాతిష్ఠాత్మకంగా సేవలంది స్తున్న హామ్స్టెక్ కాలేజ్ ఆఫ్ క్రియేటివ్ ఎడ్యుకేషన్ నేడు 'హామ్స్టెక్ లాంచ్ప్యాడ్' అనే వినూత్న మద్దతు కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ సృజనా త్మక ఆలోచనలను, నైపుణ్యాలను విజయవం తమైన వ్యాపారాలుగా మార్చుకునే అవకాశం కల్పించనున్నారు. హామ్స్టెక్ క్యాంపస్లో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో సంస్థ గత 30 ఏళ్ల ప్రయాణం, విద్యార్థుల విజయగాథలను ప్రతిబింబించే ప్రత్యేక వీడియో ప్రదర్శించారు. గత మూడు దశాబ్దాలుగా హామ్స్టెక్ ప్రాక్టికల్ శిక్షణ, ఇండస్ట్రీ ఎక్స్పోజర్ ద్వారా యువతతో సృజనాత్మకతను పెంపొందిస్తోంది. ఇప్పటివరకు 8,000 మందికి పైగా విద్యార్థులను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. వీరు బుటిక్లు, డిజైన్ స్టూడియోలు, ఫ్యాషన్ లేబుళ్లు, డిజిటల్ బ్రాండ్లు, ప్రొడక్షన్ హౌస్లు స్థాపించి స్వయం ఉపాధి సాగిస్తున్నారు. ఈ సందర్భంగా హామ్స్టెక్ సీఈఓ అజితా రెడ్డి మాట్లాడుతూ,"మా విద్యార్థుల్లో అసాధారణమైన ప్రతిభ ఉంది. ఆ ప్రతిభను విజయవంతమైన వ్యాపారాలుగా మార్చుకునేందుకు అవసరమైన మద్దతు వ్యవస్థగా హామ్స్టెక్ లాంచ్ప్యాడ్ను రూపొందించాం. వ్యాపారం అనేది దూరమైన కల కాదు, ఇక్కడ నుంచే ప్రారంభించవచ్చని విద్యార్థులకు తెలియజేయాలనేదే మా లక్ష్యం" అని తెలిపారు.

## ఏటూరునాగారం లో గ్రామ పంచాయతీ ఎన్నికలా..? లేక అసెంబ్లీ ఎన్నికలా...?

**ములుగు: పెన్ పవర్:** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం మేజర్ గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల ప్రచార హోరు అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్నాయి. రాష్ట్రమంతట మొదటి విడత స్థానిక ఎన్నికల ప్రచారాలు కొనసాగుతుంటే ములుగు నియోజక వర్గంలోని ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయితీ ప్రచారాలు అసెంబ్లీ ఎన్నిలను తలపిస్తున్నాయి. బీఆరెస్ పార్టీ నుండి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమరి లక్ష్మీనర్సింహారావు సతీమణి శ్రీలత బరిలో నిలవగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ సతీమణి శ్రీలతను బరిలో నిలిపారు. బీఆరెస్ వర్సెస్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల నడుమ కాకుండా మంత్రి సీతక్క, జిల్లా బీఆరెస్ అధ్యక్షులు కాకులమరి లక్ష్మీనర్సింహారావు నడుమ పోటీల కనపడుతుంది. ఈ స్థానిక ఎన్నికల ప్రచారంలో బీఆరెస్ అధ్యక్షులు లక్ష్మీనర్సింహారావు సతీమణీ సర్పంచ్ అభ్యర్థి శ్రీలతతో కలిసి పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం చేపడుతుండగా ప్రజలు వారిని ఆదరిస్తున్నారు. ఏ ఇంటి గడప తొక్కినా వారు చేసిన సేవలను గుర్తు చేస్తున్న ఆదరణతో ప్రచారంలో ముందుకెళుతున్నారు. ఇదిలా ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకంగా మంత్రి సీతక్కను ప్రచారంలోకి దింపేశారు. ఇంటింటి ప్రచారంలో తిరుగుతున్న సీతక్కకు ఓటర్ల నుండి కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలు, పథకాల పై నిలదీస్తున్నారు. సమాధానం చెప్పకుండా సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించుకుంటే మీకు అన్నీ వస్తాయని సీతక్క నమ్మబలికారు. ప్రజల నుండి వస్తున్న నిరసన సెగను కవరేజీ చేస్తున్న మీడియాను సైతం మంత్రి గన్ మెన్స్ అడ్డుకుంటున్నారు. అంతేకాకుండా మంత్రి ప్రచారంలో ఉన్నంత వరకు మిగితా పార్టీల ప్రచార రథాలను పోలీసులు అడ్డుకుంటున్నారు. నిరసన సెగతో మళ్లీ ప్రచారంలోకి తిరిగి రాని సీతక్క మరుసటి రోజు తన తనయుడు సూర్యను ప్రచారంలోకి దింపింది ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సూర్యను కూడా ఓటర్లు నిలదీయడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఓటర్ల పై దురుసుగా మాట్లాడుతూ అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో ఆగ్రహించిన ఓటర్లు సీతక్క తనయుడైన సూర్యను కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను అడుగుతూ రైతుబంధు, బోనస్ డబ్బులు, వ్యవసాయానికి ఉచిత కరంటు, పింఛన్ పెంపుల పై నిలదీయడంతో సమాధానం లేకుండా జారుకున్నారు. మరికొన్ని వార్డులలో కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలను కడిగిపడేసిన ఓటర్లు సమాధానాలు చెప్పకుండా గల్లీల్లోకి జారుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు. మొత్తానికి ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయితీ స్థానాన్ని చాలెంజ్ గా తీసుకున్న సీతక్కకు నిరసన సెగలే ఎదురుతున్నాయి. ఒకరు జిల్లా అధ్యక్షుడు, మరొకరు మంత్రి సీతక్క ప్రధాన అనుచరుడు గ్రామ ప్రజలు ఏవరిని ఆదరిస్తారు అనేది వేచి చూడాలి.

# హైదరాబాద్లో రోడ్డుకు ట్రంప్ పేరు...

# బండి సంజయ్ రియాక్షన్



**హైదరాబాద్ పెన్ పవర్::**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్లో ఓ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని సంచలన ప్రతిపాదన చేశారు. సోమవారం జరుగుతున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్"కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నగరంలోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న కీలక రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా నామకరణం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.
హైదరాబాద్ను టెక్ హబ్గా నిలపడంలో కీలకపాత్ర పోషించిన అంతర్జాతీయ సంస్థలు, వ్యాపారవేత్తలను గౌరవించేందుకు ప్రభుత్వం మరికొన్ని పేర్లను కూడా పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా ఓ ప్రధాన మార్గానికి 'గూగుల్ స్ట్రీట్' అని, మరికొన్నింటికి 'మైక్రోసాఫ్ట్ రోడ్', 'విప్రో జంక్షన్' అని పేర్లు పెట్టే యోచనలో ఉంది. ఇప్పటికే రావిర్యాల వద్ద నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును కలుపుతున్న 100 మీటర్ల గ్రీన్ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మభూషణ్ రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించగా, అక్కడి ఇంటర్ఛేంజ్కు 'టాటా ఇంటర్ఛేంజ్' అని నామకరణం చేశారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన వ్యక్తులు, సంస్థల పేర్లను రోడ్లకు పెట్టడం వల్ల వారికి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, అదే సమయంలో నగరానికి అంతర్జాతీయంగా మరింత గుర్తింపు లభిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.
అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. పేర్లు మార్చాలనే ఆసక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, ముందుగా హైదరాబాద్ పేరును 'భాగ్యనగర్'గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. "ట్రెండింగ్లో ఉన్నవారి పేర్లను రేవంత్ రెడ్డి పెడుతున్నారు" అని ఎక్స్ వేదికగా విమర్శించారు. నిజమైన ప్రజా సమస్యలపై మహాధర్నాతో పోరాడుతున్న ఏకైక పార్టీ బీజేపీ అని ఆయన పేర్కొన్నారు. ఈ పేర్ల మార్పు ప్రతిపాదన ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

# చైనా, జపాన్ తోనే మా పోటీ

# తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ-రేవంత్



**హైదరాబాద్ పెన్ పవర్:**
సోనియా, మన్మోహన్ సారథ్యంలో తెలంగాణ కల సాకారం అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్లో సోమవారం గ్రాండ్గా ప్రారంభమవ్వగా.. సీఎం రేవంత్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమకు మహాత్మాగాంధీ, అంబేద్కర్ స్ఫూర్తి అని, అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతోందని అన్నారు. 2047 నాటికి కొత్త లక్ష్యాలు నిర్దేశించుకున్నామన్న ఆయన.. ఆర్థిక వేత్తల అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాట్లు చెప్పారు. విజన్ డాక్యుమెంట్కు సహకరించినవారికి ధన్యవాదాలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ వేశారని, తాము కూడా తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నట్లు చెప్పారు. వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నట్లు రేవంత్ తెలిపారు."దేశానికి స్వాతంత్రం సిద్ధించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న 2047 నాటికి మనమేం సాధించగమో చెప్పాలని నిపుణులను కోరా.ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడింది. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం%ొ% ప్రజల మద్దతు కోరుతాం. భవిష్యత్తు కోసం మన కలలను నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నాం. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయి. మంచి సానుకూల వాతావరణం ఉంది. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5% వాటాను అందిస్తున్నాం. 2047 నాటికి భారతదేశ %+ఞూ%లో 10% వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది మా లక్ష్యం. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం%ొ% ఇలా తెలంగాణను స్పష్టమైన 3 భాగాలుగా విభజించాం. మూడు భాగాలుగా విభజించి ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో దేశంలోనే తెలంగాణ మొట్టమొదటి రాష్ట్రం" అని రేవంత్ పేర్కొన్నారు."చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి ప్రస్తావించదలచుకున్నా. గ్వాంగ్డాంగ్ ఆర్థిక వ్యవస్థ చైనాలోని ఏ ప్రావిన్స్కైనా అతిపెద్దది. 20 సంవత్సరాల్లో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులను, వృద్ధి రేటును సాధించారు. తెలంగాణలో కూడా మేము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నాం. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి మేమెంతో ప్రేరణ పొందాం. ఇప్పుడు మేం ఆ దేశాలతో పోటీ పడాలనుకుంటున్నాం. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు%ొ% కానీ ఆ విజన్ ను సాధించగలం. ఈ విషయంలో మా టీమ్ కు నేను చెప్పేదొక్కటే.. కష్టంగా ఉంటే, వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తా. ఇవాళ నేను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నా. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక%ొ%ఇవాళ మీరందరూ మాతో చేరారు. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నాం. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా నమ్ముతున్నా. తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ" అని రేవంత్ తెలిపారు.

# ఐఏఎస్ ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టు షాక్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐఏఎస్ అధికారిణి కాటా ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఐఏఎస్ ఆమ్రపాలిని తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని గతంలో క్యాట్ ఆదేశాలు ఇచ్చింది. క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టు స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదిపరి విచారణ ఆరు వారాలకు వాయిదా వేసింది.

# తెలుగోడికి అమెరికాలో అపూర్వమైన గౌరవం

**హైదరాబాద్ పెన్ పవర్:** మిచిగన్ రిపబ్లికన్ పార్టీ కో-చైర్గా తెలుగు వాడు అందునా తెలంగాణ ప్రాంతానికి చెందిన సన్నీరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. సన్నీరెడ్డి ఎన్నికను ప్రవాస భారతీయులు స్వాగతించారు. ఈ ఎన్నిక ద్వారా ఆయన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టీమ్ లో ఒకరిగా నిలిచారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా షాద్ నగర్ కు చెందిన సన్నీరెడ్డి, నాయకత్వ పటిమ, నిజాయితీ, ప్రజాసేవను గుర్తించిన రిపబ్లికన్ పార్టీ కో చైర్ గా ఎన్నుకొంది. అమెరికాలోని 50 రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరిని కోచైర్ గా ఎన్నుకుంటారు. వీరంతా అధ్యక్షుడికి ఆయా రాష్ట్రం నుంచి తగిన సూచనలు, సలహాలు ఇస్తూ ఉంటారు. అగ్రరాజ్యంలో పార్టీ కో చైర్ గా నిలిచిన ఏకైక తెలుగు వ్యక్తిగా సన్నిరెడ్డి నిలిచారు.
మిచిగన్ రాష్ట్రానికి చెందిన ఎన్ఆర్ఐ సన్నీ రెడ్డి వెయిన్ స్టేట్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మెంబర్ గా కూడా ఎన్నికయ్యారు. ఈ మధ్యనేఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో తలలు పండిన అందరినీ వెనక్కి తోసి రిపబ్లికన్ పార్టీ తరపున మంచి మెజారిటీతో సన్నీ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించారు. 1994లో ఆయన వెయిన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి కెమికల్ ఇంజినీరింగ్లో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయన చివరకు అదే వర్సిటీలో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మెంబర్ ఎన్నికైన మొదటి వ్యక్తిగా నిలిచారు. అనేక సంవత్సరాలుగా మిచిగన్ రాష్ట్రంలోని విద్య,ఆర్థిక, సామాజిక రంగాల అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలు తనను
ఈ స్థాయికి తీసుకు వచ్చాయంటారు సన్నీరెడ్డి.. కాలేజ్ ట్యూషన్ కాస్ట్ తగ్గించి విద్యను అందరికీ అందుబాటులోకి తేవడం,విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచడం, ఆలుమినితో కెరీర్ గైడెన్స్ సేవలను విద్యార్థులకు అందించేలా చేయడం వంటి విషయాలను వివరించి మిచిగన్ ఓటర్లను ఆయన ఆకట్టుకున్నారు. సన్నీరెడ్డికి అమెరికా తెలుగు సంఘంతో మంచి సంబంధాలున్నాయి. ప్రస్తుతం బోర్డ్ ఆఫ్ ట్రస్టీగా ఆటాకి సేవలందిస్తున్నారు. 2017 లో హూస్టన్, 2021 లో కెంటకీ, 2024 లో ఫ్లోరిడా హరికేన్ల సమయంలో అమెరికన్ రెడ్ క్రాస్ సొసైటీతో పని చేయడమే కాకుండా కావాల్సిన ఫండ్స్ రైజ్ చేశారు. ఆయనకు ట్రంప్ బృందంలో చోటు లభించడం అమెరికాలోని తెలుగువారికే కాకుండా ఇండియన్ కమ్యూనిటీ సైతం గర్వించదగిన విషయమని పలువురు ఎన్నారైలు అభిప్రాయపడ్డారు.

# అబాకస్ పోటీలలో రాణించిన వాణినికేతన్ విద్యార్థులు

**రాజన్న సిరిసిల్ల డిసెంబర్ 8: పెన్ పవర్:**సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట జోనల్ లెవెల్ అబాకస్ పోటీలలో వాణినికేతన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో జరిగిన పోటీలలో మంద మెగాన్ష్, నంది రిశ్విత, తీగల శాన్విక, మామిడి అరవింద్ లు విజేతలుగా నిలిచారు గాజుల మహేష్ బాబు, దూది అద్విత్ రెడ్డి, లింగంపల్లి దేవాన్ష్, అన రాశి సురేఖ, వజ్జపల్లి యాగ్నిక, గూడెల్లి ఆరుశ్, ఈదుల చిద్విలాసిని, ఎలుక సహస్ర, గడ్డమీది శ్రీ వైజ్ఞిక, సిరికొండ రిత్విక్, బిల్లవేణి దీక్షిత్, బొమ్మ కంటి రక్షిత్ రెడ్డి, కుక్కల హిమశ్రీ లు ప్రతిభ కనబరిచారు. అబాకస్ పోటీలలో రాణించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, అబాకస్ ఉపాధ్యాయులు రాజు రమేష్, రాజు, సుమంగళిలతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని జెకెఏ షోటోఖాన్ కరాటే విద్యార్థుల ప్రతిభ




**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని జెకెఏ షోటోఖాన్ కరాటే విద్యార్థుల అత్యంత ప్రతిభ కనబరచి పథకాలు సాధించారు. ఆదివారం జగిత్యాలలో పవన్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జె కె ఏ షోటోఖాన్ కరాటే ఇనిస్ట్రక్టర్ కోంద్ర నాగరాజు ఆధ్వర్యంలో 11మంది విద్యార్థులు పాల్గొని 4 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్, 4 బ్రాంజ్ మెడల్స్ గెలుపొందారు. రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థులను జె కె ఏ షోటో ఖాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యకుడు నూకల బాణయ్య , పీడీ కొమురోజు శ్రీనివాస్, కరాటే మాస్టర్స్ బొడ్డేళ్ల ఇంద్రాణి, పొట్ల శ్రవణ్ కుమార్, దేవాన్ష్ లు అభినందిచారు.

## ఫ్యూచర్ సిటీకి అన్నపూర్ణ స్టూడియో తరలింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫ్యూచర్ సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో నాగార్జున ప్రధాన ఆకర్షణగా నిలిచారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట ఆయన ఫ్యూచర్ సిటీకి వచ్చారు. అక్కడ ముఖ్యమంత్రితో కలిసి స్టాల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాగార్జున కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ ని కూడా ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తాంమని ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనడం సంతోషంగా ఉందిని..ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్ నేను చదివాను, చాలా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇక్కడ ఒక ఫిలిం హబ్ ని కూడా తయారు చేయాలని చర్చలు జరుగుతున్నాయని. అన్నపూర్ణ స్టూడియోస్ ని కూడా ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తామన్నారు.

అయితే కొత్తగా ఫ్యూచర్ సిటీలో అన్నపూర్ణ స్టూడియోను నిర్మిస్తారా లేకపోతే..పూర్తిగా బంజారాహిల్స్ నుంచి తరలిస్తారా అన్నది క్లారిటీ లేదు. అన్నపూర్ణ స్టూడియోను నిర్మించినప్పుడు అవి కొండలు, గుట్టలు, అతి కష్టం మీద నిర్మాణాలను పూర్తి చేశారు. ఇప్పుడు అన్నపూర్ణ స్టూడియో అత్యంత బిజీ ఏరియాల్లో ఒకటి. ఆ ల్యాండ్ వేల కోట్ల ఖరీదు చేస్తుంది. హిల్ట్ పాలసీలో భాగంగా అన్నపూర్ణ స్టూడియోను ఫ్యూచరీ సిటీకి తరలించేలా ఏమైనా ఒప్పందం చేసుకుంటున్నారా అన్నది తెలియాల్సి ఉంది.

హిల్ట్ పాలసీ ప్రకారం ప్రభుత్వం ఓ పర్పస్ కోసం కేటాయించిన భూములు అంటే..ఫ్యాక్టరీ లేదా సినీ స్టూడియో వంటి వాటికి కేటాయించిన భూములు వాటికే వినియోగించాలి. ఇతర వాటికి అనుమతి లేదు. అన్నపూర్ణ స్టూడియో స్టూడియో నిర్వహణకు మాత్రమే ఆ స్థలంలో వినియోగించాలి. మల్టీ యూజ్ గా ప్రభుత్వం మారిస్తే, శివారు ప్రాంతానికి స్టూడియో తరలించి అక్కడ రియల్ ఎస్టేట్, హొటల్స్ వంటివి చేసుకోవచ్చు. నాగార్జునలో మంచి వ్యాపారి ఉన్నారు ఆయన ఏ నిర్ణయం అయినా తీసుకోవచ్చు.

# వికసిత భారత్ లో తెలంగాణ కీలకం




**హైదరాబాద్ పెన్ పవర్:**
రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మట్ ఘనంగా ప్రారంభమైంది.. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించి కీలక ఉపన్యాసం చేశారు. లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని అన్నారు. అన్ని రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమన్నారు గవర్నర్ విష్ణుదేవ్ వర్మ.. గవర్నర్ ప్రంసంగం అనంతరం నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. యువ సీఎం రేవంత్ అద్భుతాలు చేశారని.. నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి ప్రశంసించారు. 20 లక్షల మంది రైతుల రుణాలు మాఫీ చేశారన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు.. విద్యాప్రమాణాల పెంపునకు కృషి చేస్తున్నారన్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందన్నారు. హైదరాబాద్ దేశానికి అతిపెద్ద ఆర్థిక కేంద్రం అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలలో రాష్ట్రాల పాత్ర కీలకమన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం నుంచి సాయం అందిస్తామన్నారు. హైదరాబాద్ ఒక నగరం కాదు..అనేక రంగాలకు హబ్.. దేశ ఆర్థిక రంగానికి హైదరాబాద్ పిల్లర్ అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచాలన్నారు. వికసిత్ భారత్ సాధనలో రాష్ట్రాలు భాగం కావాలన్నారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీఉండాలని.. పెట్టుబడులకు భారత్ స్వర్గధామం..సురక్షితమైన దేశం అని పేర్కొన్నారు. గత పదేళ్లలో దేశం అనేక రంగాల్లో ప్రగతి సాధించిందన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకుంటోందన్నారు. వికసిత్ భారత్ 2047లో తెలంగాణది కీలకపాత్ర అని వివరించారు.

# బెంగళూరు తర్వాత హైదరాబాదే

**హైదరాబాద్ పెన్ పవర్:**
దేశీయ ఐటీ ఎగుమతుల్లో బెంగళూరు 40 శాతం వాటా కలిగి ఉండగా, చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గొప్ప వాటాను కలిగి ఉందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్మాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025'లో ఆయన ప్రసంగించారు. అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో బెంగళూరుతో హైదరాబాద్ నగరం పోటీ పడుతోందని డీకే శివకుమార్ అన్నారు. ఈ రెండు మహానగరాలు ప్రపంచంతో పోటీ పడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్ తరానికి ఏం కావాలో తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేసిందని ఆయన ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం, దక్షిణ భారతదేశ అభివృద్ధికి కర్ణాటక సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ రాష్ట్రం కూడా గణనీయమైన వాటాను కలిగి ఉందని అన్నారు. కాలిఫోర్నియా వంటి ప్రపంచస్థాయి నగరాల్లో 13 లక్షల మంది భారతీయ ఇంజినీర్లు పనిచేస్తున్నారని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రిగా రెండేళ్లు పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి మరింత దృఢంగా నిలదొక్కుకోవాలన్న ఉద్దేశంతో తాను ఈ సదస్సుకు వచ్చానని ఆయన పేర్కొన్నారు.



**ప్రముఖులకు రోబో ఆహ్వానం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్మాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025' ప్రారంభమైంది. ఈ సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. సదస్సు ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సినీ నటుడు నాగార్జున, దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు తదితరులు హాజరయ్యారు. సదస్సుకు వచ్చిన ప్రముఖులను 'రోబో' ఆహ్వానించడం అందరినీ ఆకట్టుకుంది. ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల విస్తీర్ణంలో జరుగుతున్న ఈ సదస్సు నేడు, రేపు కొనసాగుతుంది. 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. సదస్సు ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడకి చేరుకుని స్టాళ్లను పరిశీలించారు. వివిధ అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సదస్సులో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. తెలంగాణలో ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వం అందించే సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి ఈ సదస్సులో వివరిస్తారు.

# లక్ష కోట్ల పెట్టుబడికి ట్రంప్ కంపెనీ

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను వివరించి పెట్టుబడులను ఆకర్షించటం, యువతకు ఉపాధి కల్పించటమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా రెండు రోజుల పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' సోమవారం అట్టహాసంగా ప్రారంభం అయింది. భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసిన ఈ సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ రైజింగ్ సమిట్ వేదికగా తెలంగాణలో భారీ పెట్టుబడులు ప్రకటించింది ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ. ఈ మేరకు ఈ కంపెనీ డైరెక్టర్ ఎరిక్.. వచ్చే పదేళ్లలో రూ. లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటన చేశారు.భారత్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు తామము సిద్ధంగా ఉన్నామని ఎరిక్ వెల్లడించారు. ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ కార్పోరేషన్ లో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన డోనాల్డ్ ట్రంప్ రివోకబుల్ ట్రస్ట్‌కు 52 శాతం వాటా ఉంది. ఈ ట్రస్ట్ కింద మరిన్ని కంపెనీలు ఉన్నాయి. ఫ్లోరిడా లోని సరసోటా కేంద్రంగా ఈ కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. డొనాల్డ్ ట్రంప్ తరచూ పోస్టులు చేసే ట్రూత్ సోషల్‌ను కూడా ఈ కంపెనీ నిర్వహిస్తోంది. కాగా, హైదరాబాద్‌లో ఓ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం తెలిసిందే. సిటీలోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా పేరు పెట్టాలని చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

రూ. 25 వేల కోట్లతో అదానీ డేటా సెంటర్..

ఈ సదస్సులో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ కూడా భారీ ప్రకటన చేశారు. రూ. 25 వేల కోట్ల పెట్టుబడితో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రూ. 4 వేల కోట్లతో రహదారి సౌకర్యాలు కల్పించనున్నామని తెలిపారు.మరోవైపు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు 44 పైగా దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా పేరుపొందిన కంపెనీల నుంచి ప్రతినిధుల బృందాలు ఈ సదస్సులో పాల్గొంటున్నాయి. అమెరికా నుంచే వివిధ కంపెనీలకు చెందిన 46 మంది ప్రతినిధులు వస్తున్నారు. రెండు రోజుల సదస్సులో మొత్తం 27 అంశాలపై చర్చలు జరగనున్నాయి. అందుకు వీలుగా సెమినార్ హాళ్లను అధికారులు సిద్ధం చేశారు. సదస్సు నిర్వహిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంగణమంతా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దారు. కాగా తెలంగాణ పర్యటన ఎప్పటికీ గుర్తుండిపోయేలా గ్లోబల్ సమిట్ డెలిగేట్లకు ప్రత్యేక సావనీర్లుతో కూడిన బహుమతిని అందించనున్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభం..




**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ప్రారంభమైంది. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం మధ్యాహ్నం ఈ సదస్సును ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరులోని ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల విస్తీర్ణంలో రెండు రోజులు (డిసెంబర్ 8, 9 తేదీల్లో) ఈ సమ్మిట్ నిర్వహిస్తోంది. నిర్ణీత లక్ష్యాలు నిర్దేశించుకొని తెలంగాణ ముందుకెళ్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్లోబల్ సమ్మట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. మహిళా రైతులను ప్రోత్సహిస్తున్నాం. వారికి బస్సులను సైతం ఇచ్చి ఆర్థికంగా ఎదిగేలా చేస్తున్నాం. కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మౌలిక వసతుల కల్పనకు, రోడ్లు, రైల్వే, విమానాశ్రయాలు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని' గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు.ఆరు ఖండాల నుంచి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, కీలక వ్యక్తులు ఈ సదస్సులో భాగస్వామి అవుతున్నారు. అంతకుముందు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025 ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. అక్కడున్న వారిని పలకరించి, వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజకీయ, వ్యాపార, సినీ, క్రీడా సహా ఇతర రంగాలకు చెందిన వారు ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొని సందడి చేశారు. వెయ్యి వరకు వాహనాలు పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యార్థి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నటుడు నాగార్జున తదితర ప్రముఖులు హాజరయ్యారు.

తెలంగాణలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు రెండు వేల మంది అతిథులు ప్రారంభ వేడుకకు హాజరుకానుండటంతో అక్కడ మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు. అత్యాధునిక హంగులతో అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేశారు.. మరికాసేపట్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కీలక ప్రసంగం చేయనున్నారు.. తెలంగాణలో ఉన్న పెట్టుబడుల అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వం అందించే సహకారం, కంపెనీలకు ప్రోత్సాహకాతో పాటు తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందించిన విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలను, భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాధాన్యత గురించి సదస్సుకు హాజరైన అతిథులకు సీఎం రేవంత్ రెడ్డి వివరిస్తారు.మౌలిక సదుపాయాల కల్పనతోపాటు స్వదేశీ, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ, అభివృద్ధి, పరిశోధన, రంగాల్లో తెలంగాణతో భాగస్వామ్యంపై చర్చిస్తారు. రెండ్రోజుల్లో మొత్తం 27 అంశాలపై సెషన్ల వారీగా ప్రముఖులు ప్రసంగించనున్నారు. కొన్ని విషయాలపై కీలక చర్చ జరగనుంది. ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. కోటి మంది మహిళల్ని కోటీశ్వరుల్ని చేయడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవృద్ధికి తెలంగాణ చేయాల్సిన కార్యాచరణపై విజన్ డాక్యుమెంట్ లో సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించనున్నారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ సమ్మిట్ సందర్భంగా దాదాపు 6,000 మంది పోలీసు సిబ్బంది విధుల్లో ఉన్నట్లు తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి తెలిపారు. డీజీపీ వెల్లడించిన వివరాల ప్రకారం, సదస్సు జరిగే ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్ జోన్లు మరియు ఇతర ముఖ్య ప్రాంతాలలో భద్రతను పర్యవేక్షించడానికి అడిషనల్ డీజీపీలు (%ూాణ+ూం%), ఇన్స్పెక్టర్ జనరల్స్ (%×+౦%), మరియు మరో 10 మంది ఐపీఎస్ (%ఖూూ%) అధికారులు కూడా పర్యవేక్షిస్తున్నారు. అంతర్జాతీయ అతిథులు, ప్రముఖులు హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు.

## మా బిడ్డను రక్షించండి: మాలి దేశంలో తీవ్రవాదులు కిడ్నాప్ చేశారు.



**కరీంనగర్ పెన్ పవర్:** పొట్ట చేతపట్టుకుని బతుకు దెరువు కోసం మాలి దేశంలో పనిచేస్తున్న నల్లమాసు ప్రవీణ్ రెడి, కుమారాకుల రామచంద్రలను కిడ్నాపర్ల చెర నుండి విడిపించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ బాధితుల కుటుంబ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ప్రవీణ్ రెడ్డి తండ్రి జంగయ్య తోపాటు రామచంద్ర సహోద్యోగులు, స్నేహితులు పలువురు కరీంనగర్ లో కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్, ఏపీలోని కర్నూలు జిల్లాకు చెందిన రామచంద్ర మాలి దేశంలో రూబీ కంపెనీలో ఏడాది కాలంగా ఉద్యోగం చేస్తున్నారని వారిని గత నెల 23న మాలి దేశంలోని జె.ఎన్.ఐ.ఎం అనే తీవ్రవాద సంస్థ సభ్యులు కిడ్నాప్ చేశారని వాపోయారు. ఇప్పటి వరకు వారిద్దరి ఆచూకీ లేదని, పక్షం రోజులు దాటినా ఆ దేశ ప్రభుత్వం తమకు ఎలాంటి సమాచారం కూడా ఇవ్వడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు.

తామంతా కూలీ పని చేసుకుంటూ పొలం పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నామని, తమ బిడ్డలను కిడ్నాప్ ఎందుకు చేశారో కూడా తమకు తెలియడం లేదని పేర్కొన్నారు. మాలి దేశ ప్రభుత్వంతో మాట్లాడి వారిద్దరిని కిడ్నాపర్ల చెర నుండి రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ భారత విదేశాంగ శాఖ మంత్రిత్వ కార్యాలయ అధికారులతో మాట్లాడారు. మాలి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కిడ్నాపర్ల చెర నుండి తెలంగాణ వాసులను రక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ బాధిత కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడుతూ. ప్రవీణ్, రామచంద్రలను కిడ్నాపర్ల చెర నుండి విడిపించేందుకు మాలి దేశంతో సంప్రదింపులు జరిపి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల: పెన్ పవర్:** గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు.ఆయా కేంద్రాల్లో కల్పించిన వసతులపై ఆరా తీసి, అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్, కౌంటింగ్ కు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వసతుల తీరును అడిగి తెలుసుకున్నారు వేములవాడ అర్బన్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి ఇంచార్జి కలెక్టర్ తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిలువలు పరిశీలించి, సేకరణ, తరలింపు గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.